ప్రజలకు అందుబాటులో ఉంటూ

# వైద్య సేవలు అందించండి




జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం - ప్రజాల కోసం

నిజామాబాద్

శుక్రవారం 10 జనవరి 2024 www.prajajyothinews.com పేజీలు :04

# సంక్షేమ పథకాలను.. సద్వినియోగం చేసుకోవాలి

## - మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ - జిల్లా కలెక్టర్ తో భేటీ

**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:నిజామాబాద్, జనవరి 9 :** మైనారిటీల అభ్యున్నతిని కాంక్షిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ సూచించారు. గురువారం ఆయన నిజామాబాద్ నగర పర్యటనకు విచ్చేసిన సందర్భంగా అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. స్థానిక రోడ్లు - భవనాల శాఖ అతిథి గృహంలో ఆయన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో పాటు ఇతర జిల్లా అధికారులతో భేటీ అయ్యారు. జిల్లాలో మైనారిటీ వర్గాల స్థితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు. మైనారిటీల కోసం ఉద్దేశించిన సంక్షేమ, అభివృద్ధి పథకాల గరించి అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని చైర్మన్ తారిఖ్ అన్సారీ అధికారులకు సూచించారు. ఇందిరమ్మ మహిళా శక్తి పథ



## బోర్డు నిబంధనల ప్రకారం ఫైళ్ళ నిర్వాణ జరగాలి



వాణి వొకేషనల్ జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ డిఐఈవో

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: ఇంటర్ బోర్డు రూపొందించిన నియమ నిబంధనల ప్రకారం ఫైళ్ళ నిర్వహణ కళాశాల నిర్వహణ జరగాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ ఆదేశించారు. నిజామాబాద్ పట్టణంలోని వాణి వొకేషనల్ ప్రైవేటు జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమాలపూడి

వాహనదారులు విధిగా

# హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలి

### అవగాహన ర్యాలీలో జిల్లా జడ్జి, కలెక్టర్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:**నిజామాబాద్, జనవరి 9 : ప్రమాదాల బారిన పడకుండా, ఎంతో విలువైన ప్రాణాలను కాపాడుకునేందుకు వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలని జిల్లా జడ్జి సునీత కుంచాల, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించకుని జిల్లా పోలీస్, రవాణా శాఖల ఆధ్వర్యంలో



# బీడీ కార్మికులందరికీ పెంచిన జీవన భృతి చెల్లించాలి

## - బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో 10 లక్షల మంది బీడీ కార్మికులకు 4016 రూపాయల జీవన భృతి చెల్లించాలని బహుజన లెఫ్ట్ పార్టీ(బహుజన కమ్యూనిస్టు) రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.సిద్ధి రాములు డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్ లో జరిగిన బీడీ జీవన భృతి ధర్నా కార్యక్రమంలో దండడి వెంకట్ మాట్లాడుతూ 2014లో అప్పటి (టీఆర్ఎస్ పార్టీ ఎన్నికల సమయంలో బాల్కొండ ఎన్నికల సభలో బీడి కార్మికులకు అందరికి పెన్షన్ ఇస్తామని చెప్పి ఓట్లు వేయించుకోని అదికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వం కేవలం 3 లక్షల మందికి 2016 ఇచ్చి మిగిలిన 7 లక్షల మందికి ఇవ్వకుండా ఎగ్గొట్టిందిని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 4016 ఇస్తామని చేసిన వాగ్దానం అమలు అమలు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నికరంగా 8 నెలలు మాత్రమే పాలన సాగిసించినందున ఇప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రమైన రాజకీయ పోరాటం చేయడం లేదన్నారు. తక్షణమే బీడీ కార్మికుల జీవన భృతి పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రకటన చేయకపోతే తెలంగాణ అన్ని జిల్లాల నుండి వేలాదిమంది బీడీ కార్మికులతో పాదయాత్రలతో ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంతకు ముందు తిలక్ గార్డెన్ రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుండి ప్రదర్శనగా రైల్వే






స్టేషన్ మీదుగా ధర్నా చౌక్ వరకు చేరుకోని అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత రాష్ట్ర నాయకులు ఎం. అజయ్,ఎస్.డి. మహిమూద్,ఎస్.డి.సయ్యద్,చాట్ల శవ్వ,అరుణ,బిఎల్ టీయూ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్,తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం,సిరిసిల్ల నాయక ులు,అజయ్,సిద్ది పేటజిల్లా అధ్యక్షులుశ్రీ హరి,కామారెడ్డి జిల్లా నాయకులు,కుమ్మరి రవి,నిజామాబాదు జిల్లా నాయకులు బి.జగదీష్,సైయ్యద్,సూజాత,రేణుకా, తెలంగాణ బహుజన టేకేదార్ యూనియన్, నాయకులు ఏ.శ్రీ నివాస్, మారుతి,ప్రభాకర్.సుదర్శన్, గంగాధర్ తదితరులున్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ
# వైద్య సేవలు అందించండి




## - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డా. బి. రాజశ్రీ

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ప్రభుత్వ వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డా. బి. రాజశ్రీ అన్నారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ ఆధ్వర్యంలో వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష సమావేశాన్ని డిఎం హెచ్ వో కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుకూలంగా ప్రతి ఉద్యోగి పనిచేయాలన్నారు. ముఖ్యంగా సమయపాలన పాటిస్తూ ,ప్రతిరోజు ఓపిని టార్గెట్ కనుగుణంగా చూడాలని క్షేత్రస్థాయిలో వెళ్ళినప్పుడు మూమెంట్ రిజిస్టర్ లో రాయలన్నారు. పీహెచ్సీలో లీవ్స్ రిజిస్టర్ మైంటైన్ చేస్తూ, ఎస్సార్ అప్డేషన్ చేసి , పెండింగ్ పనులు ఏవి ఉండకుండా చూడాలన్నారు. జిల్లా ఉప వైద్యాధికారులు, వైద్యాధికారులు ఆరోగ్య ఉప కేంద్రాలను, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ల ను ,పల్లె దవఖానాలను, బస్సు దావకానాలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, పి హెచ్సి పరిధిలో ఉన్నటువంటి సాంఘిక సంక్షేమ హాస్టల్ లను పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, పి హెచ్సీలో రోగ నిర్ధారణ పరీక్షాలని ల్యాబ్ టెక్నీషియన్లు నిర్వహించి రికార్డులు మెయింటైన్ చేయాలన్నారు. పీఎస్సీలో ఫార్మసిస్టులు ఔషధాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, ప్రాథమికఆరోగ్య కేంద్రస్థాయిలోనే మాతృ మరణాలపై ,శిశు మరణాలపై, ఐదు సంవత్సరాల లోపు చిన్నపిల్లల మరణాలపై ఆశాలు, ఏఎన్ఎం, పర్యవేక్షక సిబ్బందితో ప్రతి నెల సమీక్షించాలని కోరారు. మాతా శిశు ఆరోగ్య సేవలో భాగంగా ప్రతి గర్భిణీ స్త్రీలను 100% రిజిస్టర్ చేస్తూ నాలుగు



పరీక్ష లను వైద్యాధికారి చేత చేయాలి అని, అదేవిధంగా, క్రమం తప్పకుండా పరీక్షలను స్థానిక ఏఎన్ఎం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారులు ఆర్మూర్ డాక్టర్ రమేష్, బోధన్ డాక్టర్ రాజు , జిల్లా టీకాల నియంత్రణ అధికారి డాక్టర్ అశోక్ , జిల్లా కీటక జనంతో వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్, ప్రోగ్రాం అధికారులైన డాక్టర్ వినీత్ రెడ్డి, డాక్టర్ సుప్రియ, డాక్టర్ వెంకటేష్, ఏవో చందర్, ఎస్ ఓ రాజేశ్వర్ ,డి హెచ్ ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు , డి డి ఎం నారాయణ, శ్రీనివాస్, డి పి సి వెంకటేశం ,వివిధ పి హెచ్సీల నుండి విచ్చేసిన వైద్యాధికారులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో** నిజామాబాద్, జనవరి 9 : జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను పరిశీలించారు. అవసరమైన చోట కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ మరమ్మతు పనులను పక్కాగా జరిపించాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతతో పనులను నిర్దిష్ట గడువు లోపు పూర్తి చేయించాలని పంచాయతీరాజ్ ఈ. ఈ శంకర్ కు సూచించారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల భద్రత విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి ఎమ్మార్వో.



**రెంజల్, జనవరి 09(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని దూపల్లి గ్రామంలో గల జెడ్పి హెచ్ఎస్ పాఠశాలను గురువారం రోజున ఎమ్మార్వో శ్రావణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించి అనంతరం వంటశాలలోని వంట సామాగ్రిని పరిశీలించి పిల్లలకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట లక్ష్మి, పిఆర్టియు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్ ఉపాధ్యాయులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ ను తనిఖీ చేసిన ఎంపీడీవో.



**రెంజల్, జనవరి 09(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని బోర్గం గ్రామంలో గల అంగన్వాడి సెంటర్ ను గురువారం రోజున స్థానిక ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు సరైన సమయంలో పౌష్టికారాన్ని అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. అనంతరం పాలు గుడ్లు, పిల్లలకు తప్పనిసరిగా ఇవ్వాలని అంగన్వాడీ టీచర్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ ఎంపీడీవో శ్రీనివాస్, స్థానిక పంచాయతీ కార్యదర్శి రాణి తదితరులు పాల్గొన్నారు.

## బోర్డు నిబంధనల ప్రకారం ఫైళ్ళ నిర్వాణ జరగాలి

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**

ం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలోని తరగతి గదులను పరిసరాలను పరిశీలించారు. కళాశాల కార్యాలయం సిబ్బంది కళాశాల యాజమాన్యంతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు కార్యాలయ రిజిస్టర్లన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలు దొర్లకుండా విద్యార్థుల భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తగా ప్రతి అంశం పై శ్రద్ధ వహించాలని అన్నారు. విద్యార్థుల డేటాను సరిచేసుకునేందుకు సబ్జెక్టులు మార్చుకునేందుకు, ఫోటో సంతకము తప్పిదం సరిదిద్దుకోవడానికి ఇంటర్ బోర్డు మరో అవకాశం ఇచ్చిందని, డేటాను సారి చేసి కంప్యూటర్లలో నిక్షిప్తం చేయాలని ఆదేశించారు. ప్రయోగ పరీక్షలకు సంబంధించి అన్ని పరికరాలను,కంప్యూటర్ల ను సిద్ధంచేయాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు పై దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు నిబంధనలను అతిక్రమించిన ఏ కళాశాలపై అయిన కఠిన చర్యలు తీసుకుంటామని డిఐఈవో హెచ్చరించారు. కళాశాల ఆవరణ తో పాటు,తరగతి గదులను,ప్రయోగశాలలను,కనీసం అవసరాల కల్పనపై పర్యవేక్షణ చేశారు. నియమ నిబంధనల ప్రకారం ఫైళ్ళ నిర్వహణ,పాలనాపరమైన అనుమతులు,పరీక్ష ఫీజుల వసూలు,ఇతర అన్ని రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్, సిబ్బంది,అధ్యాపకులు హాజరయ్యారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## మైనార్టిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారి

## జిల్లా కలెక్టర్ తో భేటీ

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:

నిజామాబాద్, జనవరి 9 : మైనారిటీల అభ్యున్నతిని కాంక్షిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ సూచించారు. గురువారం ఆయన నిజామాబాద్ నగర పర్యటనకు విచ్చేసిన సందర్భంగా అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. స్థానిక రోడ్లు – భవనాల శాఖ అతిథి గృహంలో ఆయన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో పాటు ఇతర జిల్లా అధికారులతో భేటీ అయ్యారు. జిల్లాలో మైనారిటీ వర్గాల స్థితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు. మైనారిటీల కోసం ఉద్దేశించిన సంక్షేమ, అభివృద్ధి పథకాల గరించి అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఛైర్మన్ తారిఖ్ అన్సారీ అధికారులకు సూచించారు. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద ప్రభుత్వం మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తున్నందున, అర్హులైన వారు దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో మైనారిటీ వర్గాలకు సరైన ప్రాతినిధ్యం లభించేలా జిల్లా యంత్రాంగం తరపున చొరవ చూపాలన్నారు. మైనారిటీలపై దాడులు జరిగిన సందర్భాలలో పోలీస్ అధికారులు సత్వరమే స్పందించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాల్కొండ మండలం జలాల్పూర్, వేల్పూరు లలో ముస్లిం స్మశాన వాటిక స్థలాలు ఆక్రమణకు గురైనట్లు కమిషన్ దృష్టికి వచ్చిందని, క్షేత్రస్థాయి పరిశీలన జరపాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే, కమ్మర్పల్లి మండలం నర్సాపూర్ గ్రామంలో చర్చి నిర్మాణానికి నిబంధనల మేరకు అనుమతులు మంజూరు చేయాలన్నారు. నిజామాబాద్ నగర సమీపంలోని సారంగపూర్ వద్ద ఈ నెల 19, 20, 21 తేదీలలో జరిగే ఇజ్తెమాకు నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల నుండి సుమారు 30 వేల పైచిలుకు మంది హాజరయ్యే అవకాశం ఉన్నందున తాగునీటి వసతి, శానిటేషన్ వంటి సదుపాయాలు కల్పించాలని నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ రెడ్డి కి సూచించారు. అనంతరం మైనారిటీ వర్గాల వారి నుంచి కమిషన్ చైర్మన్ విజ్ఞాపనలు స్వీకరించారు. సమావేశంలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.









# వాహనదారులు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలి

## - అవగాహన ర్యాలీలో జిల్లా జడ్జి, కలెక్టర్

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:

నిజామాబాద్, జనవరి 9 : ప్రమాదాల బారిన పడకుండా, ఎంతో విలువైన ప్రాణాలను కాపాడుకునేందుకు వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలని జిల్లా జడ్జి సునీత కుంచాల, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించకుని జిల్లా పోలీస్, రవాణా శాఖల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. శిరస్త్రాణం ధరించాల్సిన ఆవశ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు చేపట్టిన ఈ ర్యాలీని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద జిల్లా జడ్జి, కలెక్టర్ లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగిన సమయాలలో విలువైన నిండు ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల ప్రతీ యేటా దేశంలో 1. 5 లక్షల వరకు ప్రమాద ఘటనలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా అతివేగంగా వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటివి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతున్నాయని అన్నారు. ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్న వారు నిండు ప్రాణాలను కోల్పోతుండగా, వారి కుటుంబాలకు కూడా తీరని నష్టం కలిగిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చిన్నచిన్న సరదాలకు పోయి నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చవద్దని హితవు పలికారు. రోడ్డు దుర్ఘటనలలో అత్యధికంగా ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారని, ఎంతోమంది క్షతగాత్రులుగా మారుతున్నారని అన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే దాదాపు 90 శాతం వరకు ప్రాణాపాయం బారి నుండి



తమను తాము కాపాడుకునేందుకు ఆస్కారం ఉంటుందని సూచించారు. ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించడాన్ని అలవాటుగా చేసుకోవాలని, దీనిని కనీస బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ఎదుటివారి వల్ల ప్రమాదాలకు గురైన సందర్భాలలోనూ హెల్మెట్ ప్రాణాపాయ స్థితి నుండి కాపాడుతుందని గుర్తు చేశారు. ప్రమాదాల నియంత్రణ కోసం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ, నిబధనల మేరకు జరిమానాలు విధించడం వంటివి చేస్తున్నప్పటికీ, ఎవరికివారు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించినప్పుడే ప్రమాదాలకు కళ్లెం వేయవచ్చని సూచించారు. హెల్మెట్ల వినియోగం అత్యావశ్యకం, సురక్షితం అనే విషయాన్ని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రమాదాలను నిలువరించేందుకు ప్రతిఒక్కరు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ, తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హితవు పలికారు. ఈ సదర్భంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచ్రక్ర వాహనదారులకు శిరస్త్రాణం ధరించాల్సిన అవశ్యకతను తెలియజేస్తూ, పలువురికి మాణిక్ బండార్ పాఠశాల సౌజన్యంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా హెల్మెట్ లు అందజేశారు. హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్న వారిని అభినందిస్తూ ముఖ్య అతిథులచే పుష్పగుచ్ఛాలు బహూకరించారు. అదేవిధంగా గాలిపటాలు ఎగురవేసే సమయంలో ప్రాణాంతకంగా పరిణమిస్తున్న చైనా మాంజాను వినియోగించ కూడదని, దీనిని నిషేధించడం జరిగిందని తెలిపారు. చైనా మాంజా నిషేధం గురించి ప్రజలకు






అవగాహన కల్పించేందుకు వీలుగా ముద్రించిన గోడ ప్రతులను జిల్లా జడ్జి, కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ బస్వారెడ్డి, సీనియర్ సివిల్ జడ్జి పి. పద్మావతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె. గోపికృష్ణ, అదనపు జూనియర్ సివిల్ జడ్జీలు ఖుష్బూ ఉపాధ్యాయ్, పి. శ్రీనివాస్ రావు, డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమినర్ దుర్గాప్రమీల, జిల్లా రవాణా శాఖ అధికారి ఉమా మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.